JET16-2-TE

# కష్టకాలంలో దేవుడు ఎక్కడ ఉన్నాడు? కార్యక్రమం-2.

అనౌన్సర్: ఈ రోజు జాస్ ఆంకర్ బర్గ్ షో లో జీవితంలో ఆశ్చర్య కార్యాలు జరుగుతాయి. ఈ రోజు ఆరోగ్యంగా ఉంటే, రేపు మీకు మరణాంతకమైన వ్యాధి ఉన్నదని డాక్టర్ చెప్పవచ్చు. విపత్తులు, వాతావరణం, నేరాలు, రోగాలు మన జీవితాల్ని ఒక్క క్షణంలో మార్చివేయ గలవు. అలాంటప్పుడు దేవుడు ఎక్కడున్నాడని ప్రజలు అడగవచ్చు. వీళ్ళు, వారికంటే ఎక్కువ బాధలు అనుభవించిన వారి వద్దనుండి జవాబులను కోరుతున్నారు. ఈ రోజు, ఇలాంటి ఇద్దరి కథనాల్ని వినండి.

జాని ఎరిక్సన్ టడా. పదిహేడేళ్ళ వయసులో ఈత కొడుతున్నప్పుడు జరిగిన ప్రమాదంలో వెన్నెముక విరిగి పక్షవాతం వచ్చింది. గత యాభై ఏళ్ళుగా చక్రాల కుర్చీలోనే కూర్చుని ఉన్నది. దానిపైన, చాతి కేన్సరు రాగా ప్రతీదినం విపరీతమైన నొప్పితో బాధపడుతుంది. మూడి బైబిలు ఇన్స్టిట్యూట్ అధ్యక్షుడు డా. మైకేల్ ఎస్లె కి భరించలేనంత వీపు నొప్పి రావడంతో ఆపదవికి రాజీనామా చేశాడు. చాలా సార్లు ఆపరేషనులు చేసి. డిస్క్ లన్నిటినీ డాక్టర్లు పూర్తిగా తొలగించి వేసి, ప్రాణాలు కాపాడేందుకు వెన్నెముకలోని ఎముకలన్నిటినీ కలిపారు. ఇప్పుడు బ్రెంట్ వుడ్, టేనేస్సి లో బైబిలు సంఘములో ప్రధాన పాస్టరుగా పనిచేస్తున్నాడు కానీ, విపరీతమైన నొప్పితో బాధపడుతున్నాడు. వీరిద్దరూ. కష్టాల్లో దేవుడు ఎక్కడ ఉన్నాడనే ప్రశ్నకు ఈ రోజు జవాబిస్తారు. ఈ ప్రత్యేక జాస్ ఆంకర్ బర్గ్ షోలో మాతో కలుసుకోండి.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మా కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాం. నా పేరు జాస్ ఆంకర్ బర్గ్ ఈ కార్యక్రమాన్ని చూస్తున్నదుకు వందనములు. ఇద్దరు అతిధులు డా. మైకేల్ ఎస్లె, డా. జానీ ఎరిక్సన్ టడా లు మన మధ్య ఉన్నారు. ఈ రోజు కార్యక్రమంలో, నిరంతర నొప్పితో జీవించేందుకు దేవుని శక్తినీ ఎలా అందుకోవాలని వీరిని అడగబోతున్నాము. మీలో కొందరు నిరంతర నొప్పితో ఉన్నారు. నిరంతర నొప్పి అనగా అది వదిలి వెళ్ళదు. అది రేపు ఉంటుంది, తర్వాతి రోజు కూడా ఉంటుంది. ఆ నొప్పి రోజు రోజుకూ అధికమై పోతుంటుంది. దాంతో ఎలా బ్రతకడం? దేవుడెలా సహాయపడతాడు? వదలని నొప్పి కృంగుదలలోకి తీసుకు వెళుతుంది. ముందుకెళ్ళ లేము. తర్వాత నిరాశా నిస్పృహలు ఎందుకంటే మనం మునుపు రోజు చేస్తున్న చిన్న చిన్న పనులను కూడా చెయ్యలేకపోతాం. ఔనా? మైకేల్ ఈ కార్యక్రమంలో ఎందుకు అనే ప్రశ్నకు మీరు జవాబివ్వండి. ఎందుకు దేవుడు శ్రమల్ని కలిగిస్తాడు?

**డా. మైకేల్ ఈస్లి :** చాలా కారణాలు, మూడింటిని చెబుతాను. మొదటిది – మనం వ్యక్తిగతంగా చేసిన పాపం కొన్ని సార్లు మనకు బాధల్ని తీసుకొస్తుంది. నిరంతరం, కాదు గాని మనం పతనమైన జీవులం గనుక, పాపపు సమస్యల్లో పడతాం. కొన్ని సార్లు మన అనుదిన జీవిత విధానమే పాపంలో నడుస్తుంటుంది. దేవుడు మనలను చేరిచేయ్యడానికి వ్యాధులను కలిగించవచ్చు. సి. ఎస్ లెవీస్. తిరగబడే మనససే కోటలో బాధ లొంగిపోవడమనే జండాను పాతుతుందని రాశాడు. నేను పాపం చేస్తుంటే, దేవుడే విధంగా, మన దృష్టిని మారల్చుతాడు.

రెండవది, పతనమైన సృష్టిలో మనం పతనమై పోయాం. ఆదిలో, ఆదాము, హవ్వలు నిషిద్ధ ఫలాన్ని తిని దేవుని ఆజ్ఞను ధిక్కరించిన రోజునుండి సమస్తం పాపంలో పతనమైంది. కనుక, మన కళ్ళకు చత్వరం వచ్చింది. పలువురికి కాళ్ళ నెప్పులు, వయసు పెరిగే కొద్ది ఒళ్లంతా వ్యాధులు. కారణం, మన పాపపు జీవితం మాత్రమేనని చెప్పడానికి వీల్లేదు ఐతే పతనమైన సృష్టిలో మనం పతనమయ్యం.

మూడవది. చాలా బాధాకరమైన నిజం, మనం గ్రహించలేని కారణాల్ని బట్టి దేవుడు కష్టాన్నిస్తాడు. ఐతే మరొక పెద్ద ప్రణాలికను నెరవేర్చడం కోసం, దేవుడు బాధల్ని కలిగిస్తాడని అనుకుంటున్నాను. నిరంతర నొప్పిలో అవిటి తనంలో ఉన్నప్పుడు మనమొక నిర్ణయం తీసుకోవాలి – ఈ భయంకర బాధలోంచి ఎలా బైటపడగలను? దేవుడు మంచివాడు, ప్రేమా మయుడు, ఐతే ఇప్పుడు నా జీవితంలో ఇన్ని కష్టాలెందుకు ఉన్నాయి?

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**ఒక వచనం, గుర్తుకు వస్తున్నది, “మీరు నాయందు చూచినట్టియు, నాయందున్నదని మీరిప్పుడు వినుచున్నట్టియు పోరాటము మీకును కలిగి యున్నందున క్రీస్తునందు విశ్వాసముంచుటమాత్రమే గాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను”. (ఫిలిప్పీ 1:29-30). లేదా అపోస్తలుల కార్యములు 14:22 "... అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెను." లేదా 2 కొరింథీ 1:5, "క్రీస్తుయొక్క శ్రమలు మాయందేలాగు విస్తరించుచున్నవో, ఆలాగే క్రీస్తుద్వారా ఆదరణయు మాకు విస్తరించుచున్నది." ఈ మూడింటినీ వివరిస్తారా?.

**డా. మైకేల్ ఈస్లీ :** పౌలు జీవితాన్ని పరిశీలించాలంటే, మనము దమస్కు మార్గం వరకు వెళ్లి చూడాలి. అతడి పిలుపును అననీయను గమనించాలి.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**అది చక్కని కథ. అది మంచి ఉదాహరణ.

**డా. మైకేల్ ఈస్లీ :** భయంకరమైన కథ

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:**ఊ. నిజమే.

**డా. మైకేల్ ఈస్లీ :** అది గొప్ప భయంకరమైన కథ. ఐతే...

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:అననీయ ఎవరో చెప్పండి.

డా. మైకేల్ ఈస్లీ : ఔను, సౌలు, క్రీస్తును అంగీకరించిన వారిని ఖైదులో ఉంచేందుకు ప్రధాన యాజకుల వద్ద అధికార పత్రాలతో బయలు దేరాడు. దమస్కు మార్గంలో అతడు వెలుగును చూచి గడ్డివాడయ్యాడు. అననీయ అనే ప్రవక్త దమస్కు పట్టణంలో నివసిస్తున్నాడు. చిన్న ప్రవక్తలు చేసే పనుల్ని చూస్తూ ఇతడు ఇంట్లోనే ఉన్నాడు. నీవు వెళ్లి తార్సు వాడైన సౌలు కొరకు విచారించుమని దేవుడు చెప్పాడు. ఆ భాగాన్ని చదువుతున్నాను.

డా. మైకేల్ ఈస్లీ : “అననీయ ప్రభువా, యీ మనుష్యుడు యెరూషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతనిగూర్చి అనేకులవలన వింటిని. ఇక్కడను నీ నామమునుబట్టి ప్రార్థనచేయు వారినందరిని బంధించుటకు అతడు ప్రధానయాజకులవలన అధికారము పొంది యున్నాడనెను. అందుకు ప్రభువునీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు" - ఇక్కడ వాక్యం మారింది - " నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదును". ఇక్కడ సౌలు అనే వ్యక్తి క్రైస్తవులను ఎంతో ద్వేషిస్తున్నాడు. వారిని చెర పట్టేందుకు యాజకుల వద్ద అధికార పత్రాల్ని తీసుకున్నాడు. ఇప్పుడు చూపులేదు, అతడిని నిలదీసే పని అననీయకు అప్పగించబడింది. తర్వాత కథ మారంది. సౌలు కంటి పొరలు రాలిపోయాయి. ఐతే, అతడు నా కొరకు అనేక శ్రమలను అనుభావించాలనేది ఆశ్చర్యం కలిగిస్తున్నది. యూదులకు యూదుడుగా సౌలు పూర్తిగా వెనుదిరిగి, అన్యులకు అపోస్తలుడుగా మారాడు. చాలా ఏండ్లు చెరసాలలో గడిపాడు. ఓడ పగిలింది, కొరడా దెబ్బలు, పాముకాట్లు, హింసలు, తరమబడి, బుట్టలో పైనుండి దించబడి ప్రాణాలు కాపాడు కోవడం కోసం పారిపోయాడు. సదా తరమబడటం, మరణం వరకు

చెరసాల జీవితం. శ్రమలను అనుభవించేందుకు ఎంపిక చేయబడ్డాడు. మీకు శ్రమలు కావాలా, సంపదలు కావాలి అన్ని నన్నడిగితే నాకు సంపదలే కావాలంటాను? ఐతే ఇది లేఖనంలో దేవుని ప్రణాలికలా కనిపించదు. మన మందరం ఏదో ఒక విధంగా శ్రమలను అనుభవించాల్సిందే.

డా. జాస్ ఆంకర్ బర్గ్: __:ఊ. ఈ వాక్య భాగంలో 26 వచనంలో పౌలు, ఆపదలో ఉన్నాననే మాటను 8 సార్లు వాడాడు. అతడు సదా ఆపదలోనే జీవిస్తున్నాడు. అతడు ఎంపిక చేయబడినవాడు. దేవుడతనిని వాడుకోబోతున్నాడు. ఐతే అతడి చెరసాల శిక్ష జీవితం, అనేకమైన హింసలు, రాళ్ళతో కొట్టబడటం, ప్రజలచే తరమ బడటం, వెళ్ళిన ప్రతి చోటా నిందల పాలవడం లాంటి అనేక శ్రమలు. ఇతడు ఘనుడైన అపోస్తలుడు పౌలు దీన్లో మన పాత్ర ఏమిటి?

డా. మైకేల్ ఈస్లి : పౌలు జీవితాన్ని చూస్తే, అతడిలా మేము ఎంపిక చేయబడకున్నా, దేవుని పిలుపు మాకు కూడా ఉన్నది. కనుక, దేవుడు పౌలును సేవకు పిలిచినప్పుడు, ఆయన తన మహిమ కోసం పౌలు నేలా, వాడుకొనున్నాడో అతడికి తెలియదనుకుంటాను. కనుక – జానీ, నేను బాధలతో నిండిన మా జీవితాలను చూసుకున్నప్పుడు, ఈ కార్యక్రమంను చూస్తున్న ప్రజలలో కొందరు మాకంటే కష్టమైన జీవితాలను గడుపుతున్నారని గ్రహించి మీరు ఎంపిక చేయబడిన వారని గ్రహించాలి. ఇదే కఠినమైన భాగం. ఈ సామర్థ్యాన్ని పోగొట్టు కుంటే, మునుపు చేస్తున్న పనుల్ని చెయ్యలేం. పనికిరాని వారమనే భావం. ఇక్కడ వాక్యము అర్థం కాలేదు కాని ఎప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడనని వాక్యమన్నది. మన శరీరాల్లో ఎన్ని బలహీనతలున్నప్పటికీ అప్పుడే మనలని వాడుకుంటాడు. ఆయన కృపకు అర్హత పొందటానికి ఒక జీవిత కాలం చాలదు. ఆ విషయాన్ని గురించి తర్వాత చర్చిద్దాం.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:ఊ సరే. ఇప్పుడు మీ గత జీవితాన్ని గురించి మాట్లాడదాం. సరేనా? ఎందుకంటే మీకు ఈ నొప్పి రాకముందు. ఏ పనినైనా సులభంగా చేసే వారు. రక్వేట్ బాల్ ఆటలో నైపుణ్యం, కారులను రిపేరు చేయడం, యింట్లో వస్తువులను బాగు చెయ్యడం, యంత్రంతో గడ్డి కోయడం, ఆ జీవితాన్ని గురించి చెప్పండి.

డా. మైకేల్ ఈస్లి : మీరు నా పాత జీవితపు సంగతులను జ్ఞాపకం చేసినందుకు వందనములు. అదంతా, నిజమే. నాలో స్వయం సంవృద్ధి ఉన్నదని తలుస్తూ మన బలహీనతల్ని మరిచిపోతాం. నేను ఎలాంటి పనినైనా నేర్చుకోగలను దేన్నైనా చేయగలను అని గర్విస్తాం. మనం ముందే చెప్పుకున్నట్లు, ఇలాంటి ఆధారాలన్నీ కూలిపోయినప్పుడు ఆత్మ పరీక్ష చేసుకుంటాం. నేను లోకంలో చేసే మామూలు పనుల్లో నాకు గుర్తింపు కలగదు. క్రీస్తు సేవలో నాకు గుర్తింపు లభిస్తుంది. క్రీస్తును గురించి ఆయన పనిని గురించి మాట్లాడితే ఆయనకు ఉపయోగపడగలం. ఆయన మనకు లోపాలున్నప్పటికీ, మనకు వ్యాదులున్నప్పటికీ మనల్ని తన కోసం వాడుకుంటున్నాడు. ఆయన అధిక జ్ఞానులను బలవంతులను కాక, జ్ఞానులను , ఘనులను సుగ్గుపరచడానికి ఈలోకంలో బలహీనులను ఏర్పాటు చేసుకున్నాడు, కనుక క్రీస్తులో స్థానాన్ని సంపాదించేందుకు కష్టపడాల్సి వస్తుంది. నా అనుభవం దేవుని గురించి నేర్పించడం కాదు వాక్యం నాకు దేవుని గురించి నేర్పించాలి.

డా. జాన్ ఆంకర్ బర్గ్: __:సరే, జానీ, నా జీవితంలో నిరంతరం వదలని నొప్పితో బాధపడుతూ నిరాశా, నిస్పృహలలో, కృంగుదలలో పడిన వారికి దేవుడు వాక్యం ద్వారా ఇస్తున్న ఓదార్పును గురించి మాట్లాడదాం. నేను మిమ్మును జ్ఞాపకం చేసుకున్నప్పుడు దేవునికి కృతజ్ఞతాస్తుతులర్పిస్తున్నానని ఫిలిప్పీ 1:3 లోని వాక్యం.

జోని ఎర్కసస్ తడ: ఆ వాక్యం ఎంతో ప్రోత్సహిస్తున్నది. ఇది ఏ సందర్భంలోనిదో చూడండి. పౌలు చెరసాలలో నుండి ఫిలిప్పీలో ఉన్న తన స్నేహితులకు వ్రాస్తున్నాడు. ప్రియ మితులారా! ఈ జైలు మొత్తం దుర్వాసన, ఇక్కడ చాలా చలిగా ఉన్నది, భోజనం బాగా లేదు. జైలు అధికారి క్రూరుడు. సహాఖైదీలు కఠినులు, చేతులకు కాళ్ళకు బిగించిన ఇనుప సంకెళ్ళు రాసుకుని పుండ్లు పడినాయి. అంటూ అతడు పత్రికను ప్రారంభించలేదు. ఆ పని చెయ్యలేదు. సనుగులతో నిందారోపనలతో పత్రిక వ్రాయలేదు. నేనైతే ఆ పనే చేసేదాన్ని, అందుకే ఈ అమృతమైన ఫిలిప్పీ 1:3 వచనం నాకెంతో ప్రోత్సాహాన్ని అందిస్తుంది. మిమ్మల్ని జ్ఞాపకం చేసుకున్నప్పుడు దేవునికి స్తుతుల నర్పిస్తున్నానన్నాడు. ఓహ్ నా దేవా! ఇది ఎంత ప్రోత్సాహం ఎందుకంటే, నా కష్టాలలో, నాకంటే ఎక్కువ కష్టపడుతున్న ఇతరులకు సహాయపడాలని ఈ వాక్యం బోధిస్తున్నది.

నా డెస్క్ కు ప్రక్కన గోడకు తగిలించ బడిన ఫోటోను చూడండి. ప్రతి రోజు నేను చక్రాల కుర్చీలో నా ఆఫీసుకు వెళ్ళినప్పుడు ఈ ఫోటోను జాగ్రత్తగా చూస్తుంటాను. ఘన లో మేము కలిసిన ఆఫ్రికను ఫోటో అది. అతడు చెట్టుపై నుండి పడగా వెన్నెముక విరిగింది. ఆసుపత్రులు, క్లీనిక్ లు, అంబులెన్సులు లేని మారుమూల ప్రాంతంలో అతడు నేలపైన పడి ఉన్నాడు అతడు అలా కొన్ని గంటల సేపు ఉన్న తరువాత, స్నేహితులు అతణ్ణి వెతికి తీసుకెళ్ళారు. ఒకే బంగిమలో వదలని నొప్పితో కూర్చుని ఉంటాడు నేను చేక్రాల కుర్చీలో నా బల్ల వద్దకు వెళ్లి ఆ ఫోటోను చూస్తే, “సణుగులు, సంశాయాల్ని మాని సమస్తాన్ని చేయనున్న ఫిలిప్పీ 2:14 వచనం నాకు గుర్తుకొస్తుంది. ఏమిటి? ఇలా చెయ్యగలనని బైబిలు ఆసిస్తున్నదా? వాక్యాన్ని ఉన్నపళంగా అంగీకరిస్తే దేవుని గురించి తెలుసుకోగలమని” మైకేల్ చెప్పాడు. కనుక నేనిక సనగను. ఫోటోలోని వ్యక్తిని చూసి నాతో నేను, ”జానీ, నీవీపులో ఎంత తీవ్రమైన నొప్పి ఉన్నాసరే, పక్షవాతం వేదిస్తున్నాసరే, నీ పక్షం వాతపు శరీరాన్ని

వీలైనంత అధికంగా క్రీస్తు పరిచర్య కోసం వాడబడుతున్నావు. మీకు వీలైనంత ఎక్కువ పరిచి, అతణ్ణి అతదిలాంటి ఇతరుల్ని సేవించబోతున్నా వన్నాను.

ప్రపంచంలో ఒక లక్ష ప్రజలు ఇలాంటి అవిటి తనంలో ఉన్నారు. వాళ్ళలో 80 శాతం అభివృద్ధి చెందిన దేశాల్లో ఉన్నారు. నేను మంచి చక్రాల కుర్చీలో భోజనం బల్ల వద్ద కూర్చున్నాను. సహాయపడే స్నేహితులున్నారు. ఈ దీవెనల్ని నేనొక్కతినే అనుభావించాలా? అబ్రహాములా లోకానికి నేను దీవెన కరంగా ఉండాలని ఆశిస్తున్నాను. దీవెనల్ని ప్రజలకు పంచుతాను. నా ఒడిలోని ఆశీర్వాదాలను బైటకు తీసి, నాకంటే ఎక్కువ ప్రజలకు ఉన్న వారిని ప్రోత్సహించ డానికి వాటిని ఉపయోగిస్తాను.

జాస్, ఆలా చేస్తే నాలోని కృంగుదల కూడా తగ్గుతుంది నేను ఉదయాన్నే లేచి స్నానం చేసి, దుస్తులు ధరించి ఇంటినుండి బైటకెల్లి, నాకంటే ఎక్కువ కష్టాల్లో ఉన్నవారిని కనుగుని మాట్లాడితే, నాలోని కృంగుదల చాలా వరకు తగ్గినట్లు అనిపిస్తుంది. నాకంటే ఎక్కువ అవిటితనంతో ఉన్నవారికి నేనెప్పుడు ఇలాంటి సలహా ఇస్తుంటాను. ఇప్పుడు కూడా ప్రజలకు నేనిదే సలహా ఇస్తున్నాను కృంగుదలకు మంచి మందు ఇదే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**ఇప్పుడు, డా. మైకేల్ ఎస్లె, జాని ఎరిక్సన్ టడాలతో మాట్లాడుతున్నాం. మనందరికీ జీవితంలో ఏర్పడే ఒక ముఖ్యంశాన్ని గురించి చర్చిస్తున్నాం నిరంతరం, వదలని నొప్పి వేధిస్తున్నప్పుడు మీరు ఏం చేస్తారు? జీవితమంతా నొప్పితోనే ఉండాల్సి వస్తే ఏం చేస్తారు? నొప్పి మరింత ఎక్కువౌతుందేమో? ఇది మిమ్మల్ని నిరాశకు కృంగుదలకు నడిపిస్తుందేమో? ఇలాంటప్పుడు దేవుడెలా సహాయపడతాడు జాని చక్రాల కుర్చీకి అతికించాల్సిన ఒక వచనాన్ని చెబుతున్నాను. దేవుడు పౌలుకు ఇచ్చిన ఆదరణతో అతడు ఇతరులను ఆధారించాడనే వచనం కనికరం చూపు తండ్రి, ఆదరించే దేవుడు, క్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడును గాక! దేవుడు మమ్ము‌ను ఏ ఆదరణతో ఆదరిస్తున్నాడో ఆ ఆదరణతో

శ్రమల్లో ఉన్నవారిని ఆదరించేందుకు, ఆయన మా శ్రమలలో మమ్ములను ఆదరిస్తున్నాడు”. (2 కొరింథీ 1:3-4). జానీ ఇది మీకే.

**జొని ఎర్కసస్ తడ:** చూడండి, కష్టాల్లో ఉనవారిని మనం ఆదరించేందుకు దేవుడు మనం కష్టాలలో ఉన్నప్పుడు మనకు ఓదార్పునిస్తాడని నేను విరామం ముందు చెప్పాను. కాళ్ళు పడిపోయినవారు, చేతులు కదలని పక్షవాతం, రోగుల్ని ఓదార్చేందుకు దేవుడు నన్ను ఉపయోగించుకోగలడు. ఇదెంత సంతోషం, ఇదెంత ఘనత, ఎంతటి సదవకాశం, దేవుని వాక్యం ఆదరిస్తుంది. నిజానికి, ఇటీవల నేను కృంగుదలలో పడ్డాను. నేనొక ఆర్థోపెడిక్ నిపుణుడి వద్దకు వెళ్లాను. అతడు తన మాజిక్ వైద్యంతో క్షణంలో నానొప్పిని తొలగించేలా ఏదైనా సర్జరీ చేస్తాడని ఆశించాను. ఐతే, అతడు తలవిదిలించి నా భర్తతో నాతో పక్షవాతంతో మీ ఎముకలు పెలుసయ్యాయి. వైద్యం పనిచెయ్యడాని చెప్పాడు. ఇది ఇటీవల కథ. మరుసటి దినం నేను పనికి వెళ్ళాలి. మా తలుపు గుండా చక్రాల కుర్చీలో బైటకు వెళ్లి ఇతరుల్ని చిరునవ్వుతో పలకరించేందుకు నాకు మనసు లేదు. గొప్ప నిరాశ, అలసట. నా గుండె పగిలి ముక్కలైంది. నేను ఫ్రీ వే లో కారు నడుపుకుంటూ ఆఫీసుకు వెళుతుండగా, ప్రతి చిన్న మిట్ట పల్లం నా వీపు నొప్పిని అధికం చేస్తున్నది.

ఉన్నట్లుండి, చాలా ఏళ్ళ క్రితం నేను కంఠోపాఠం చేసిన కీర్తన 119:50 వచనం గుర్తుకు వచ్చింది. నీ వాక్యము నన్ను బ్రదికించి యున్నది నా బాధలో ఇదే నాకు నెమ్మది కలిగించుచున్నది. ఇతర అనువాదాలు నాకు ఊరట కలిగిస్తున్నదని చెబుతున్నాయి. ఇది నిజంగా అద్భుతం, జాస్ ఆ తర్వాత ఫ్రీ వేలో నేను గమ్యాన్ని చేరేంత వరకు, నాకు గుర్తున్న వాగ్ధాల్ని అన్నిటినీ పెద్దగా నాకు నేను చెప్పుకుంటూ వెళ్ల సాగాను. ఓ దేవా, ఈ నొప్పిని తగ్గించేందుకు నీ కృపయే చాలునని. వాక్యంలో చెప్పావు. నన్ను ఎన్నడూ విడువను ఎదబాయనని చెప్పావు. నా కొరకు యుద్ధం చేస్తానని యెహోషువా గ్రంధంలో చెప్పావు. ఆ పదాలలో నాకు నిరంతరం సహాయ

పడతానని అన్నావు. సమస్తము నాకు అనుకూలంగానే జరుగుతుందని చెప్పావు. అనేక వాగ్దానాలు ఫ్రీ వేలో ప్రతి నిష్క్రమణ మార్గంలో చెప్పుకోడానికి నాకు ఇరవై వాగ్దానాలున్నాయి.

జాస్, ఇక్కడొక అద్భుతం మా ఆఫీసుకు నేను చేరుకునే సరికి, వాక్యం నన్ను బలపరిచి, నన్ను ఉత్సాహపరిచి, నూతనీకరించింది. నేను ఆశ్చర్యంతో తలవిదిలిస్తున్నాను. ఎందుకంటే మా ఇంటి నుండి ఆఫీసుకు ఇరవై నిమిషాల్లో కారులో వెళ్లిపోగలను. మనకు ఆదరణను, ఓదార్పునిచ్చి జీవితాల్ని నూతనీకరిస్తానని దేవుడిచ్చిన వాగ్దానాన్ని విశ్వసించాలి. దాన్ని పట్టుకోడం మాత్రమే కాదు, దాన్ని పెద్దగా చెప్పాలి, ఇతరులతో పంచుకోవాలి. స్వరాన్నివ్వాలి. దానికి కండల్ని, రక్తాన్ని ఇవ్వాలి. దానిని పూర్తిగా నమ్మి పలకాలి. దేవుడు కృప దయచేస్తాడు. విశ్వాసంలో మనం అడుగు ముందుకు వేసి నిరాశా నిస్పృహల్లోంచి బైట పదాలని మనకంటే అధిక బాధల్లో ఉన్న వారిని వెతికి మనం మునుపు ఎన్నడూ విశ్వసించని వాక్యపు సత్యాలను విశ్వసించాలని దేవుడు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నాడు. ప్రభువును తెలుసుకుని, ఈ విశ్వాసంలో ఆయనను నమ్మి వాక్యంలోని వాగ్దానాలను పట్టుకున్నప్పుడు నిరాశా నిస్పృహలు మంచు పొరలలా తొలిగిపోతాయి. ఇప్పటికీ, నేను కొన్ని సార్లు ఎంతగానో కృంగిపోతున్నా, నా నొప్పిని భరించలేకపోతున్నా. నాతో దేవుని వాక్యమున్నది. కొద్ది సేపటి క్రితం మైకేల్ చదివిన, నా జీవితానికి ఓదార్పునిచ్చే వాగ్దానాలున్నాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**మైకేల్ ఇక్కడ మనం అంశాన్ని మార్చాలి. సరేనా? బాధల్ని గురించి మాట్లాడినప్పుడు, సంఘంలో అనేకులు దేవుడు మనకు ఆరోగ్యం, ఐశ్వర్యాలనివ్వాలని తలుస్తుంటారు. దేవుడు వీటిని మనకిస్తున్నాడు. ఐతే ఇతర వచనాల్ని ప్రజలు వదిలి వేస్తున్నారు. కొన్నిటిని చెప్పండి.

**డా. మైకేల్ ఈస్లి :** ఫిలిప్పీ 1:29-30. మీరు నాయందు చూచినట్టియు, నాయందున్నదని మీరిప్పుడు వినుచున్నట్టియు పోరాటము మీకును కలిగి యున్నందున క్రీస్తునందు విశ్వాసముంచుటమాత్రమే గాక

ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షమున మీకు అనుగ్రహింపబడెను. ఫిలిప్పీ పత్రిక ఎంతో సంతోషాన్నిస్తుందని జాని మనతో చెప్పింది. మీరు కూడా శ్రమపడతారని పౌలు చెప్పాడు. నిజమే, ఈ దీవెనలు ఎంతో అధ్భుతమైనవి. ఐతే నా వలెనె మీరు కూడా శ్రమపడతారన్నాడు.

అపోస్తలుల కార్యములు 14:22. "అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు" ఉంది. ఇది చాలా కష్టమైన పని పాపపు లోకంలో ఉన్నాం – పతనమైన లోకంలో పతనమైన ప్రజలం.

రెండవ కొరింథీ 1:5, క్రీస్తుయొక్క శ్రమలు మాయందేలాగు విస్తరించుచున్నవో, ఆలాగే క్రీస్తుద్వారా ఆదరణయు మాకు విస్తరించుచున్నది.

చివరిగా మొదటి పేతురు 4:12. "ప్రియులారా, మిమ్మును శోధించుటకు మీకు కలుగు చున్న అగ్నివంటి మహాశ్రమనుగూర్చి మీకేదో యొక వింత సంభవించునట్లు ఆశ్చర్యపడకుడి". ఇక్కడ కఠినాంశం. క్రీస్తు మహిమ వెల్లడైనప్పుడు మీరు సంతోషించు నిమిత్తము. క్రీస్తు శ్రమల్లో మీరు పాలివారైనట్లుగా సంతోషించుడి. శ్రమపడే వారిని గురించే వ్రాయబడింది. ఆరోగ్యం, ఇశ్వర్యాలను అధికంగా ఆశించేవారు ఈ పత్రికను గురించి ఏం తలుస్తున్నారో గాని, అందరం శ్రమను అనుభవిస్తాం గనుక, శ్రమలలో ఏం చెయ్యాలో ఈ పత్రిక బోధిస్తున్నది.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**ఔను, మనకు సమయం తక్కువగా ఉంది. నేను మరొక్క అంశాన్ని, మరణభయాన్ని గురించి చర్చించదలచాను. మనం ముగ్గురం గత రెండు సంవత్సరాలలో చనిపోతా మనుకున్నాం. నేనీ మాట చెప్పకూడదు కాని, జానీ, తాను చనిపోతాననుకోగానే, ఈ విపరీత బాధ తొలగిపోతుందని ఎంతో సంతోషించింది. మీకూ నాకూ దానిపై నియంత్రణ లేదు. దేవుడే మనల్ని కాపాడాడు.

ఔనా? ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు ఉన్నవారు కష్టాన్నెదుర్కునేందుకు దేవుని వద్దకు ఆదరణనేలా పొందగలరు?

**డా. మైకేల్ ఈస్లీ :** మొదటిగా, మనకు యేసుతో వ్యక్తిగత సంబంధ ముండాలి. దీనిని మనం ముఖ్యంగా గమనించుకోవాలి. క్రీస్తు ఈ లోకంలో జీవించి, మరణించి, పాతిపెట్టబడి, తిరిగి లేచాడు. క్రీస్తును అంగీకరిస్తే వారి పాపములు క్షమించబడి వారికి నిత్య జీవం లభిస్తుందనే వాగ్దానాన్ని దేవుడిచ్చాడు. ఇదే ఇక్కడ ముఖ్యాంశం క్రీస్తును రక్షకునిగా అంగీకరించే పనిలో మనం దీన్ని ముఖ్యంగా గమనించాలి.

కనుక ఇలాంటి సమస్యల లోంచి వెళుతూ సర్జరీ చేయించుకున్నప్పుడు, నేను బ్రతకడం బాగుపడటం దేవుని చేతుల్లోనే ఉంది. మన బ్రతుకు దినాల్ని, తల వెంట్రుకల్ని ఆయన లెక్కించాడు. ఎంత కాలం జీవిస్తామో ఆయనకు తెలుసు కనుక ఈ సర్జరీ నన్ను దేవుని వద్దకు తీసుకు వెళితే, ఇది ఆయన చిత్తమని సంతోషిస్తాను, చనిపోకపోతే, ఈ లోకంలో మరికొన్ని రోజుల్ని దేవుడిచ్చాడని అనుకుంటున్నాను.

మళ్ళీ జాని మాటను గమనిద్దాం. ఇది క్రైస్తవులకు కష్టమైన అంశం జాని, తీరని సమస్యతో సదా బాధపడుతున్నది. నాకు ఎప్పుడూ వీపులో నొప్పి ఉన్నవారు మీకు తెలుసు. ఆమె నాకు పరిచర్య చేస్తుండగా నాకేమి సమస్య లేదని చెబుతాను. ఐతే జానీ తన కష్టాన్ని చెబితే నాకెంతో బాధ వస్తుంది. నాకు స్నేహితులున్నారు. వీపు నొప్పితో బాదపడుతున్న వారితో నేను కొంత సమయం గడుపుతుంటాను ఈ వైద్యాన్ని వారు మొదటిసారి తెలుసుకుంటున్నారనుకుంటాను. పక్షవాతం బారిన పడిన ఒక వ్యక్తిని మీరు కలుసుకున్నప్పుడు భవిష్యత్తులో వారి గతి ఏమౌతుందో మీకు ముందే తెలుసు. ఐతే వారితో ఆ సంగతి చెప్పలేరు. విశ్వాసంతో రోజు ప్రార్ధన చెయ్యండి. ఫలితం లభిస్తుంది. స్వస్తత లభిస్తుందంటారు. ఇదే, కృంగుదల ఆత్మా న్యూన్యతాభావం, నిరాశల్లో ఉన్న వ్యక్తికి దేవుడు నన్ను చంపినా సరే, నేను ఆయననే ప్రేమిస్తాను.

ఇకపైనా జీవితమెలాగుంటుందో నాకు తెలియదు. ఐతే, నేను ఆయన యందే విశ్వాసాన్ని నిలుపుకోడానికి ప్రయత్నిస్తున్నాను. వ్యాధుల్లో కూడా నిన్ను నమ్మేలా చెయ్యమనే వ్యక్తికి మధ్యనున్న వ్యత్యాసం. జాస్, జీవితంలో నన్ను నిలిపేది ఇదే.

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**పక్షవాతంతో పడి ఉన్న మీకు కాన్సర్ ఉన్నదని డాక్టర్ చెప్పినప్పుడు “నేనిక బ్రతకడం వృధా” అన్నారు. తర్వాత మీపైన మీ భర్త కెన్ కున్న ప్రేమను బట్టి -

**జొని ఎర్కసస్ తడ:** నిజం

**డా. జాస్ ఆంకర్ బర్గ్: __:**దేవుడు మీ మనసు మార్చాడు. ఏం జరిగింది?

**జొని ఎర్కసస్ తడ:** ఔను. నిజం చెప్పారు నాకు stage three cancer ఉన్నదని నిర్ధారించినపుడు, దేవుడు త్వరలో నన్ను తన వద్దకు తీసుకెళ్తాడని అనుకున్నాను. ఐతే నా భర్త చూపిస్తున్న ప్రేమను, చేస్తున్న పరిచర్యను గుర్తించాను అతడికి నేను అవసరం ఇది నిజంగా ఆశ్చర్యకరమైన విషయం. ఎందుకంటే నాకే సహాయం అవసరం. అతడు సదా నాకు పరిచర్య చేస్తుండాలి. ఐనా నేనంటే ఎంతో ప్రేమ కనుక నేను చనిపోకుండా అతడి సంతోషాన్ని కొంత కాలం నిలపాలని అనుకున్నాను అతడికి సౌకర్యంగా ఉండేలా చూడాలి. మరణకాలం సమీపించినపుడు ఈ పాటను గుర్తుచేసుకుంటాను. నేను యోర్దాను నదిని దాటినపుడు నా భయాలన్నీ తీరిపోతాయి. మరణం, నరకపు వేదనలాంటివన్ని, నన్ను కానానుకు చేరుస్తాయి. నేను నిత్యత్వపు అవతలి వైపుకు చేరుకున్నప్పుడు నా భర్త చేయిపట్టుకుని ఇదే పాటను పాడుతాడని నాకు అనిపిస్తున్నది.

**డా. జాన్ ఆంకర్ బర్గ్: __:మంచిది. వచ్చే వారపు ప్రశ్నను మీరు వినాలని అనుకుంటున్నారని నాకు తెలుసు. ఆ ప్రశ్న ఇది. తమ వ్యాధిని గురించి విశ్వాసంతో ప్రార్ధించిన అందర్నీ దేవుడు బాగుచేస్తాడు? ప్రార్ధన చేయగానే అందరు బాగౌతారా? ఈ ఇద్దరు అతిదుల్ని జవాబు చెప్పమని అడుగుతాను దాన్ని తప్పక చూడండి.**

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**

**చట్టనూగా, TN 37414 అమెరికా.**

**మా వెబ్ సైట్: JAshow.org**